నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 07, జూన్ 2024 పేజీలు: 04




# శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో మహా అన్నదానం

- ఆలయ అభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే శ్రీ గణేష్
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన ప్రతాప్, ముప్పిడి గోపాల్, పాండు యాదవ్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 6:

**కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూబోయిన్‌పల్లి** చిన్న తోకటలోని శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో గత 11సంవత్సరాల నుండి ప్రతినెల అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తున్నామని, శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి, జాజుల సాయి తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిగతా 2లో..



# ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

- అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టి చంపాలని చెప్పి మిల్లులు, కాంట్రాక్టర్లతో పర్సంటేజీలు వసూలు చేయడం ఏంటి?
- వాత పెడతా, బొంద పెడతా అంటూ కాలక్షేపానికి పరిమితం కావద్దు..
- బిజెపి గెలుపునకు కాంగ్రెస్సే కారణం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

వనపర్తి ప్రతినిధి,
నేటి ఫోకస్ న్యూస్:

**కాంగ్రెస్ ప్రభుత్వం** ఏర్పడిన నాటి నుంచి వనపర్తి నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి పని లేకపోయినా మైకు పట్టుకుంటే కర్ర కాల్చి వాత పెడతా, బొంద పెడతా, వాత పెడతా అంటూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతున్న ఊత పదాలు మానుకోవాలని మిగతా 2లో..



# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- నీట్, పాలిసెట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘన సన్మానం

2







# నీట్‌లో 18వ ర్యాంక్ సాధించిన భూక్యా సిరివెన్నెల సాయి

- అభినందించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

2

# ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

(మొదటిపేజీ తరువాయి..)

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ సూచించారు. గురువారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బిజెపి విజయానికి కాంగ్రెస్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి రాజకీయాలలో హుందాతనాన్ని కాపాడాలని తమ అంతర్గత పోరును అందరిపై రుద్దడం తగదని హితవు పలికారు. పూటకో పార్టీ మార్చే మీరు బిఆర్ఎస్ వెంట్రుక కూడా కదిలించలేరని రాజకీయాలు పార్టీల మూల సిద్ధాంతాలపై ఉంటాయి కానీ ఏ పార్టీ సిద్ధాంతం తెలియని మీరు సొంత పార్టీ వారిని ద్రోహులుగా చిత్రీకరించడం నమ్మకద్రోహులను అందరం ఎక్కించడం మీకు తెలిసిన విద్య అని విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 1,25,000 ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి సాధించిన తమ నేతను విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మివేసినట్టే అవుతుందన్నారు. ఎన్నికలకు ముందు మేఘ రెడ్డి వేదికల పైకి ఎక్కి అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టి చంపాలని చేసిన ప్రసంగాలు మరిచి రైస్ మిల్లుల్లో తన అనుచరుల ద్వారా కమిషన్లు దండుకోవడంతోపాటు కాంట్రాక్టర్లతో ఎనిమిది శాతం పర్సంటేజీలు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మరో నాలుగున్నర సంవత్సరాల కాలంలో అవినీతికి పాల్పడకుండా పారదర్శక పాలన అందించాలని అభివృద్ధిపై దృష్టి సారించి విమర్శలను మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ తిరుమల్, ప్యాట తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.





# ముత్యాలమ్మ ఆలయంలో మహా అన్నదానం

- ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదానం
- ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 6:

న్యూ బోయిన్ పల్లిలోని పెద్దతోకటలో ముత్యాలమ్మ దేవాలయంలో మహా అమావాస్యను పురస్కరించుకొని, ఆలయ కమిటీ సభ్యులు ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ తో కలిసి అన్నదాన కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... దేవాలయానికి వెళ్లి దేవుళ్లను పూజిస్తే, కోరిన కోరిక తీరుతాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంచుకోవాలని కోరారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులతో పాటు పేదతోకట ప్రజలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అమావాస్యను పురస్కరించుకొని తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామికి ఎమ్మెల్యే మేఘారెడ్డి నైవేద్యం సమర్పించారు. వనపర్తి మండలం పెద్దగూడెంకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి సునీత దంపతులు ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆం జనేయ స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు భజనలు, కోలాటాలు, మహిళలు బొడ్డెమ్మలు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి భక్తులను అభినందించారు.



# నీట్‌లో 18వ ర్యాంక్ సాధించిన భూక్యా సిరి వెన్నెల సాయి



మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 06:

ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన భూక్యా సిరి వెన్నెల సాయిని యస్.టీ కేటగిరిలో జాతీయ స్థాయి 18వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా వారి స్వగృహానికి వెళ్లి విద్యార్థిని మరియు వారి కుటుంబ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపి భూక్యా సిరి వెన్నెల సాయికి స్టెతస్కోప్ ని బహుమతిగా ఇచ్చి ఇలాగే ఉన్నత విద్యను అభ్యసించి మంచి డాక్టర్‌గా వారి సేవలను నలుగురుకీ ఉపయోగపడేలా ఉండాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో మహా అన్నదానం

(మొదటిపేజీ తరువాయి..)

గొప్పదని, ఒక్క పూట భోజనం పేదలకు పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తినిస్తుందని వారు తెలిపారు. నూతన ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన్న ప్రతాప్, ముప్పిడి గోపాల్, పాండు యాదవ్ తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, సదానంద్ గౌడ్, సోషల్ వర్కర్ రామారావు, ఆలయ నిర్వాహకులు జాజుల విజయలక్ష్మి విట్టల్ రావు, ముఖేష్ యాదవ్, విజయ్ కుమార్, గోపాల్ యాదవ్, వినీత్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. నీట్, పాలీసెట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం చేసి అభినందించారు. ఈ మేరకు బుద్ధారం సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో విద్యను అభ్యసించిన పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ప్రహర్షను, పాలీసెట్ లో ర్యాంకులు సాధించిన మనీ చరణ్, శ్రీరమ్య, వర్షిని లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థల వ్యాపారాన్ని అరికట్టాలి

## – జన సమితి జిల్లా అధ్యక్షులు: ఎంఏ ఖాదర్ పాష

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేస్తామని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల శాఖల అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు గత సంవత్సరం రిజల్ట్ ప్రకారంగా ఓచర్లు బోర్డు పెట్టుకొని చలామణి అవుతున్న ప్రైవేటు విద్యా సంస్థల పైన ప్రభుత్వం నిబంధనలు పాటించని



పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యరంగం బలోపేతానికి ప్రభుత్వం పాఠశాలలు కళాశాలలు సంక్షేమ హాస్టల్ యూనివర్సిటీలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్య ప్రమాణాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు లాప్టాప్ లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని ఫీజుల పేరిట ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఫీజులను నియంత్రించాలని వారిపై కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను జిల్లా అధికారులు కలెక్టర్, డీఈఓ తక్షణమే స్పందించి సీజ్ చేయాలని అన్నారు. లేని పక్షంలో తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో మండలాల్లో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని ఖాదర్బాషా హెచ్చరించారు.



# నాగ్సన్‌పల్లిలో ఆచార్య జయశంకర్ బడిబాట

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి, దయానంద రెడ్డి–జూన్ 06:**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నవీన్,అంగన్వాడీ టీచర్స్ స్వప్న, యాదమ్మ, విజయ, విద్యార్థుల తల్లిదండ్రులతో బడిబాట అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించడం, డ్రాప్ అవుట్‌ని తగ్గించడం, విద్యార్థుల నమోదు పెంచడం ఈ బడిబాట ముఖ్య ఉద్దేశమని ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, నరసింహులు, బాల నరసయ్య, బాబర్, రేఖ, కిషన్, రాజు, సుధారాణి, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**
ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



# అందరికి జై భీమ్ జై కాన్షీరాం..

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, భామిని రఘుపతి ( స్టేట్ కోఆర్డినేటర్)–జూన్06:**
సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ సార్ గారి ఆదేశాల మేరకు ఈరోజు 06-06-2024 కంది మండల కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం మార్పును ఆహ్వానిస్తూ ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నం తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది %దీజ,ాజ,ాు% ప్రజల వారసత్వ ప్రేరణను కొనసాగించడానికి ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని , ఆమోదించడానికి ప్రభుత్వానికి పవలసిందిగా రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు. సంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు %�d% కంది మండల అధ్యక్షులు బక్కి యాదగిరి, కే.ప్రవీణ్, విష్ణువర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.









# కార్పొరేట్ కాలేజీల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

◆ బి.సి సంఘ నాయకులు జాజుల

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)–జూన్ 06:**
పేద విద్యార్థుల రక్తాన్ని జలగల్లా తాగుతున్న విద్యాసంస్థలను అరికట్టాలని, ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓర్ఘాని కలవడం జరిగింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కొన్ని కార్పొరేట్ కాలేజీలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ లక్షల రూపాయలు దోచుకుంటున్నాయి. మరియు 60 శాతం ఫీజు కడితేనే విద్యార్థులకు కాలేజీలో అడ్మిషన్లు ఇస్తాము అంటున్నారు. హైదరాబాద్ నగరంలో వందల సంఖ్యలో అక్రమంగా బ్రాంచ్‌లు పెట్టి నడుపుతున్నారు అని వెల్లడించారు.





# దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- అన్ని దానాల కన్నా అన్నదానము మిన్న
- బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 6:

మహా అమావాస్య పురస్కరించుకొని న్యూ బోయినపల్లి లోని బాపూజీనగర్ శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయంలో, జయనగర్ చౌరస్తా లోని నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు. కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద అన్నదానం కార్యక్రమాన్ని కొనసాగించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపూజీనగర్ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, రామారావు, శ్రీకాంత్, పుట్టి నరసింహ, జహంగీర్ గౌడ్, నరేందర్, జయనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు రాము గౌడ్, అనిల్, శశిధర్ గౌడ్, వరప్రసాద్ పాల్గొన్నారు.

# తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్

- కెసిఆర్ అవినీతి, అక్రమాలపైనా దృష్టి
- అధికారం లక్ష్యంగా బిజెపి ప్లాన్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్ 06:

బిజెపి తెలంగాణ రాజకీయాలపై గట్టిగానే ఫోకస్ పెట్టనుంది. బిఆర్ఎస్ కనుమరుగు కావడంతో ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసేందుకు కసర్తుత చేసే అవకాశం ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంత బలం చాటిని బిజెపి ఇప్పుడు ఎంపి ఎన్నికలతో మరింత బలోపేతంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇక్కడ గెలిచిన 8మంది ఎంపిల్లో మరోమారు ఒకరిద్దరికి మంత్రి పదవులు దక్కే ఛాన్స్ ఉంది. కిషన్‌రెడ్డి గత మంత్రివర్గంలో ఉన్నారు. ఇప్పుడు ఆయనకు ఇస్తారా లేక మరెవరికైనా ఇస్తారా అన్నది చూడాలి. మరోవైపు కెసిఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలన్న పట్టుదల కాంగ్రెస్ , బిజెపి నేతల్లో కనిపిస్తోంది. ప్రభుత్వ ఏజెన్సీలు కూడా కేసీఆర్‌పై నిఘా పెట్టాయని బిజెపి పరోక్షంగా హెచ్చరికలు చేస్తోంది. ఎన్నికలకు ముందు కేసీఆర్ చుట్టూ కేంద్ర పెద్దలు ఉచ్చు బిగిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఇంతకాలం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగవచ్చుని లీకులు ఇచ్చారు. నీటిపారుదల శాఖకు చెందిన అనుచిత చెల్లింపులకు సంబంధించి నిర్దుష్టమైన ఆధారాలు కేంద్ర ప్రభుత్వ వద్ద ఉన్నాయిన బిజెపి నేతలు బాహాటంగగానే చెబుతున్నారు. జైలుకు పంపుతామని పదేపదే చెబుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విషయం ఎలా ఉన్నప్పటికీ తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ పట్టుదల ఇప్పుడు మరింతగా పెరిగింది. తమ బలం పెరిగిందన్న ధీమాలో ఉన్నారు. కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెబుతున్నారు. ఇకపోతే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమని రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త సైతం అత్యున్నత పదవిని అందుకోవడం బీజేపీలోనే జరుగుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించిందని అంటున్నారు. బీజేపీకి కులం, మత భేదాల్లేవని.. పేదరికమే ప్రాథమికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజాధనాన్ని తన కోసం కేసీఆర్ దుబారా చేయడాన్ని ప్రజలు సహించలేదని, అందుకే ఎన్నికల్లో ఓడించారని అన్నారు.






# ప్రభుత్వం గుర్తింపు లేని జూనియర్ కళాశాలలు రద్దు చేయాలి

- తెలంగాణ బి.సి. సంఘం అధ్యక్షులు సిద్ధం రాజు ముదిరాజ్

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 06:

ప్రభుత్వం గుర్తింపు లేని జూనియర్ కళాశాలలు రద్దు చేయాలి, అదేవిధంగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా బుక్స్ అమ్మటం జరుగుతుంది. కావున వారిపై చర్య తీసుకోవాలి లేనిపక్షంలో ప్రతి ప్రైవేట్ పాఠశాల ముట్టడి చేయడం జరుగుతుంది అని పట్టణ బి.సి సంఘ నాయకులు సిద్ధం రాజు వెల్లడించారు.




# మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ దంతోజు శ్రీనివాస చారి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

జనం మెచ్చిన నేత నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజా సమస్యలకి పరిష్కారం చూపుతూ కల్వకుర్తి ప్రజల పక్షాన నిలబడి కల్వకుర్తి అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ బీసీ కమిషన్ సభ్యుడు బిజెపి పార్టీ కల్వకుర్తి ఇంచార్జ్ తల్లోజు ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ దంతోజు శ్రీనివాస చారి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.